## ఆసియా ఇంటర్ సెక్స్ ఉద్యమ

# బహిరంగ ప్రకటన




బ్యాంకాక్, థాయిలాండ్ లో ఫిబ్రవరి 2018, 8 నుండి 11 వరకు, 'ఇంటర్ సెక్స్ (మధ్యలింగ) మానవ హక్కుల నిధి' (Intersex Human Rights Fund) సహకారంతో ఆసియా యొక్క మొట్టమొదటి "మధ్యలింగ" వ్యక్తుల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా సమావేశం లో పాల్గొన్న సభ్యుల ద్వారా 'ఇంటర్ సెక్స్ ఆసియా'ను స్థాపించడం జరిగింది. Intersex Asia- ఆసియాలోని మానవ హక్కుల ఆధారిత మధ్యలింగ వ్యక్తుల సంస్థల మరియు మధ్యలింగ వ్యక్తుల హక్కుల సాధన కొరకు పనిచేస్తున్న మధ్యలింగ ఉద్యమకారుల, వారి సంఘాల మరియు ఉద్యమాల మొట్టమొదటి ప్రాంతీయ నెట్వర్క్) .

ఈ సమావేశం హాంకాంగ్ (చైనా), ఇండియా, ఇండోనేషియా, మయన్మార్, నేపాల్, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, తైవాన్, థాయిలాండ్ మరియు వియాత్నం దేశాలనుండి వచ్చిన ఆయా దేశాల మధ్యలింగ వ్యక్తుల సంస్థల మరియు సంఘాల 14 మంది ప్రతినిధులను ఒక్క వేదిక మీదికి తీసుకువచ్చింది.

ఇంటర్ సెక్స్ ఆసియా (intersex Asia ) ఆసియాలోని మధ్యలింగ వ్యక్తుల మానవ హక్కుల ప్రచారం, వాటి పరిరక్షణ పై అవగాహన పెంచే దిశగాను, వారి మరియు వారి సంఘాల ప్రాతినిధ్య గళంగా వ్యవహరించుటకుగాను, మరియు వారియొక్క జీవించే హక్కును, శారీరక ఆరోగ్యం, పరిపూర్ణత, సమగ్రత (integrity), స్వయంప్రతిపత్తి (-వారి శరీరం పై హక్కు, అవగాహన) మరియు స్వయం నిర్ణయాధికారం, అన్ని సమయాలలోను అన్ని ప్రాంతాలలోను అనుసరిస్తూ రక్షింపబడుతూ ఉండేలా కృషి చేయడానికి ఉద్దేశింపబడినది.

**ఈ సందర్భం ఆసియా మధ్యలింగ ఉద్యమానికి ఇరుసుమేకు (linchpin) వంటిది. ఎందుకంటే ఇది ఆసియాలోని మధ్యలింగ వ్యక్తుల మానవహక్కుల ప్రత్యక్షత మరియు గుర్తింపుకు ఒక చారిత్రాత్మక సంఘటన కనుక.**

ఆసియా అంతటిలోని వైద్య నిపుణులకు మధ్యలింగ వ్యక్తులపై గాని వారి సమస్యలపై గాని ఎలాంటి శాస్త్రీయమైన అవగాహన లేని కారణంగా వారిపై అన్ని స్థాయిలలోను (బాల్య, కౌమార, వయోజన), సాధారకరణ నెపంతో అవసరం లేని అమానవీయ పద్ధతుల ద్వారా చికిత్సలు, శాస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి.

మధ్యలింగ వ్యక్తులు ఖచ్చితమైన పురుష లేదా స్త్రీ శారీర లక్షణాలకు (లింగావయవ నిర్మాణం, క్రోమోసోములు మరియు హార్మోనులు) భిన్నమైన లక్షణాలతో జన్మిస్తారు. ఈ కారణంగా వారు చాలా సందర్భాలలో, చిన్న పెద్ద తేడా లేకుండా, కళంకులుగా ముద్ర వేయబడతారు. ఆరోగ్యం, శారీరక సమగ్రతను కాపాడుకునే హక్కు, హింస మరియు అనాదరణ, వివక్ష నుండి విముక్తి, సమానత, వంటి పలురకాలైన మానవహక్కుల ఉల్లంఘనకు గురిచేయబడతారు.

ఆసియాలోని మధ్యలింగ వ్యక్తులు నిరంతరం సంస్కృతి పరమైన, మతపరమైన, సాంప్రదాయ పరమైన మరియు వైద్య పరమైన తప్పుడు నమ్మకాలు, అలవాట్లు కారణంగా హింసకు వివక్షకు మాత్రమే కాకుండా కొన్ని సందర్భాలలో వారిని హత్యలకు కూడా గురిచేస్తున్న సమాజంలో బ్రతుకుచున్నారు. కాబట్టి వారికి సంబంధించిన సాంఘిక, రాజకీయ, చట్టపరమైన మార్పులు తీసుకురావడంలో వారు ముఖ్య పాత్ర వహించేలా మద్దతు ఇవ్వాల్సిఉంది.

ఇంటర్ సెక్స్ ఆసియా, ఆసియా ఖండంలోని దేశాలలో మధ్యలింగ సంఘాల పట్ల జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘన, వివక్ష లపై జనసామాన్యంలో వివరిస్తూ వారిపై అవగాహన పెంచే కార్యక్రమాలలో నిమగ్నమైన, మధ్యలింగ వ్యక్తులు వారి సంస్థలచే నడపబడుతున్న ఒక స్వయంప్రతిపత్తి గల సంస్థ.

ఆసియా intersex ఫోరమ్ మరియు intersex ఆసియా సంస్థలు, మాల్టా డిక్లరేషన్ (Malta declaration)గా పిలవబడే మూడవ intersex ఫోరంలోను, 2017 లో జరిగిన LIGA ఆసియా pre-conference వెలువరించిన బహిరంగ ప్రకటనలోని సూత్రాలను పునరావలోకనం చేసుకోడమేకాక వాటిని పునరుద్ఘాటిస్తూ తీర్మానం చేయడం జరిగింది. అంతేకాక మధ్యలింగ వ్యక్తులపై వివక్షతను రూపుమాపి ఆసియాలో వారి హక్కుల అమలు, పరిరక్షణకు మరియు జీవించే హక్కు, శరీర సమగ్రత, భౌతిక స్వయం ప్రతిపత్తి మరియు స్వయం నిర్ణయాధికారాలను నిర్ధారించేల డిమాండ్ చేయాలని తీర్మానించడమైనది.

బ్యాంకాక్, థాయిలాండ్,
11 ఫిబ్రవరి 2018,

## ఉపొద్ఘాతం (Preamble)

మేము, అనగా మధ్యలింగ వ్యక్తులము, మా అస్తిత్వం వాస్తవమని, కేవలం ఆసియా దేశాలలోనే కాక ప్రపంచ వ్యాపితంగా ప్రతి దేశంలోనూ ప్రతి మతంలోనూ మా ఉనికి ఉన్నదని పునరుద్ఘాటిస్తున్నాము. కాబట్టి మధ్యలింగ వ్యక్తులకు సంబంధించి సామాజిక, రాజకీయ, మరియు చట్టపరమైన మార్పులు తీసుకురావడంలో వారు 'సారధ్య భాగస్వాములుగా' ఉండేలా సహకరించాలి.

మేము ఆసియాలోని విభిన్నమైన ప్రాంతాలనుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మధ్యలింగ వ్యక్తులము. మేము మాపై ఉన్న వివక్ష, చిన్నచూపులను నిర్మూలించుటలోనూ మా హక్కుల ప్రచారంలోనూ, వాటి రక్షణలోనూ కలసికట్టుగా పనిచేస్తున్నవారము.

## మా డిమాండ్లు:

* మధ్యలింగ వ్యక్తుల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని వారి వ్యధను  గుర్తించాలి.

* లింగ బేధము, మధ్యలింగ వ్యక్తులపై అనవసర వైద్య విధానాలు, వారిపట్ల వివక్ష, వారిని అత్యధిక వ్యధకు, మానసిక సంక్షోభానికి గురిచేస్తుందని గుర్తించాలి.

* మధ్యలింగ వ్యక్తులకు ఉద్దేశించిన ప్రతి పదంలోనూ వాక్యంలోనూ వ్యక్తమవుతున్న వివక్షను రూపుమాపాలి.

* మధ్యలింగ వ్యక్తులై ఉండుట కేవలం ఒక శారీరక తత్వమేగాని ఆ వ్యక్తి యొక్క లైంగికతకుగాని (sexuality) జెండరు గుర్తింపుకు (gender  identity) కి గాని ఎలాంటి సంబంధం లేదని గుర్తించాలి. ఒక మధ్యలింగ వ్యక్తి తనకు తాను స్త్రీగాగాని, పురుషుడిగాగాని లేదా రెండు లక్షణాలు కలిగిఉండడంగాని, ఏ లక్షణాలు కలిగిఉండకపోవడంగాగాని గుర్తించుకోవచ్చు. వారి లైంగికత (హెటేరో సెక్సువల్, లెస్బియన్, బైసెక్సువల్, ఎసెక్సువల్) ఏదైనా కావచ్చును.

* సరిచేస్తున్నామన్న నెపంతో వారిపై జరుగుతున్న మానసిక వైద్య విధానాలు, శస్త్రచికిత్సలు లాంటి వాటిని నిలిపివేయడానికి చట్టాలను ప్రవేశపెట్టాలి. మధ్యలింగ వ్యక్తులను వారి శరీర సంబంధిత (శరీర సమగ్రత, ఆరోగ్యం తదితర) విషయాలపై వారే స్వయంగా తగు నిర్ణయాలు తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలి.

* జన్యు పరమైన pre-implantation genetic diagnosis, పిండస్థ దశలో జరిగే స్క్రీనింగ్ మరియు పిండస్థ శిశువుపై జరిగే ప్రయోగాలను, ఒకవేళ మధ్యలింగి అని తెలితే చేసే గర్భస్రావాలు లాంటి వాటిని నిరోధించాలి.

* మధ్యలింగ వ్యక్తులపై సరికాని, లోపభూయిష్టమైన, వైద్య పద్ధతులు, మరియు విధానాలను నిరోధించాలి. జెండర్ ఎంపిక (gender  selection) కొరకు పిండస్థ దశలోనూ, నవజాత శిశువుపైనా మందులు వాడకం లేదా ఇతర విధాలా వైద్య జోక్యం కేవలం మధ్యలింగ వ్యక్తుల పట్ల వారి వైవిద్యం పట్ల పూర్తి అవగాహన రాహిత్యమే.

* మధ్యలింగ వ్యక్తులపై బలవంతపు (ఆ వ్యక్తి అనుమతి లేకుండా) గర్భ నిరోధక వైద్య విధానాలను (sterilization methods) నిలిపివేయాలి.

* స్త్రీ పురుషేతర లింగ భేదాలపై, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (WHO) మరియు International classification of Diseases వంటి సంస్థల వైద్య విధానాలలో కొనసాగుతున్న మధ్యలింగ స్థితి ఒక వ్యాధి లక్షణమన్న భావనను తొలగించాలి.

* గర్భస్థ దశలో (ప్రసవానికి ముందు) జరిపే కౌన్సిలింగ్ మరియు మద్దతుకు సంబంధించిన  పాఠ్యాంశాలలో మధ్యలింగ వ్యక్తులపై అవగాహన ప్రస్తావనను జోడించాలి.

* మధ్యలింగ శిశువులపై, వంశ గౌరవం పేరిట జరిగే భృణ హత్యలను, పరిత్యజించడాలను (abandon) అరికట్టాలి.

* క్రమబద్ధీకరణ పేరుతో మధ్యలింగ శిశువుపై, వారిని మగశిశువులుగా (వారసత్వం కారణాలకై) మార్చే శస్త్రచికిత్సలను నిలిపివేయాలి.

* మధ్యలింగ వ్యక్తులు సంతానోత్పత్తికి పనికిరారన్న నెపంతో వారి వారసత్వ హక్కును తిరస్కరించడం మానాలి.

* మధ్యలింగ వ్యక్తుల సంఘాలను, సమకాలీన (peer) సహాయక బృందాలను గుర్తించి వాటికి వనరులు సమకూర్చి బలపరచాలి.

* వివక్ష వ్యతిరేక చట్టాలకు మధ్యలింగ లక్షణాలను కూడా చేర్చి వారిపై వివక్షను నిర్మూలించే చర్యలు చేపట్టాలి. మరియు జాతి, వర్ణ, ప్రాంత, వివక్షతలనుండి కూడా వారికి రక్షణ కల్పించాలి.

* లైంగిక వేధింపులు, హింస నుండి కాపాడే చట్టాల ద్వారా మధ్యలింగ వ్యక్తులకూ రక్షణ కల్పించాలి.

* అంగ వైకల్యంతోవున్న మధ్యలింగ వ్యక్తులకు చట్టపరమైన రక్షణ కల్పించాలి.

* శరణార్థ మధ్యలింగ వ్యక్తులకు కూడా రక్షణ మరియు సరైన మానసిక వైద్య సహాయాన్ని అందించాలి.

* వివాహ మరియు దత్తత లాంటి విషయాలలో మధ్యలింగ వ్యక్తులకు సమానమైన, వివక్షరహిత, చట్టపరమైన రక్షణ కల్పించాలి.

* పనిచేయు ప్రదేశాలలో వారిపై వివక్షనుండి రక్షణ కల్పించాలి.

* మధ్యలింగ వ్యక్తులకు, వారి కుటుంబ సభ్యులకు సహకరించే, సురక్షితమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, పరిసరాలను కల్పించే ప్రయత్నం చేయాలి.

* మానవ హక్కులపై ఆధారిత మధ్య లింగ సమాచారం / విద్య ద్వారా వారిని వారి కుటుంబ సభ్యుల సాధికారతను పెంపొందించాలి.

* మధ్యలింగ వ్యక్తులకు, వారి కుటుంబ సభ్యులకు తమలాంటి వారితో సంబంధాలు కలుపుకుని మధ్యలింగ వ్యక్తుల సంఘాల ఏర్పాటుకు సహకరించాలి.

* మధ్యలింగ వ్యక్తులకు వారి వైద్య సమాచారాన్ని మరియు చరిత్రను (medical records and history) పూర్తిగా తెలిసికొనుటకు అవకాశం కల్పించాలి.

* పౌర, సాంఘిక సంస్థలలో (హాస్పిటళ్లలోనూ, విద్య మరియు ప్రభుత్వ సంస్థలలోను) వారి గోప్యతకు (privacy) రక్షణ కల్పించాలి.

* మధ్యలింగ వ్యక్తులకు వారి పౌరసత్వ విషయమై, వారి పౌర హక్కుల విషయమై సమాచారం అందేలా చూడాలి.

* మధ్యలింగ వ్యక్తులకు వారి శరీర సమగ్రత, వారి శ్రేయస్సుకు సంబంధించి సహాయం అందించే విషయంలో, స్వయంప్రతిపతి గల, రోగ నివారణ పద్ధతులుకానీ, మానసిక, సాంఘిక మరియు సమకాలీన మద్దతు వారికి వారి కుటుంబ సభ్యులకు వారికి సహాయసహకారాలు అందించేవారికి వారి జీవిత కాలంపాటు (వారు కోరుకున్న విధంగా), లభించేలా చూడాలి.

* మధ్యలింగ వ్యక్తుల శ్రేయస్సు విషయంలో ముఖ్య పాత్ర వహించే నిపుణులకు ఆరోగ్య సేవలందించేవారికి నాణ్యమైన శిక్షణ అందేలా చూడాలి.

* మధ్యలింగ వ్యక్తులకు శారీరిక మానసిక ఆరోగ్య అవసరాలకు సరిపడిన సరియైన, ఆరోగ్య సేవలను అందుబాటులోకి తేవాలి.

* మధ్యలింగ శిశువులను స్త్రీ లేదా పురుషునిగా నమోదు చేసేటప్పుడు వారు పెరిగి పెద్దవారవుతున్నప్పుడు అందరి వ్యక్తులులాగే వారూ వారికి సరి అనుకున్న వివిధ లింగ, లైంగిక తత్వ గుర్తింపులను పొందే అవకాశం ఉందనే అవగాహనా కలిగివుండాలి.

* తమ లింగ, లైంగిక తత్వ గుర్తింపు రకము /వర్గమును తరువాతి కాలంలో అవసరానికనుగుణంగా మార్చుకునే సులభతరమైన పాలన విధానాలు ప్రవేశ పెట్టాలి. వయోజనులైన, సామర్ధ్యము కల చిన్నవారైనా ప్రతి వారు తమను స్త్రీ (female - F), పురుషుడు (male - M), నాన్-బైనరీ (non binary) లేదా ఏ ఇతర గుర్తింపునైనా ఎంచుకునే అవకాశం కల్పించాలి. భవిష్యత్తులో జాతి మతం లాగ లింగ బేధాన్ని లేదా జెండరును జనన పత్రాలలోగాని గుర్తింపు పత్రాలలోగాని ఒక అంశంగా ఉండకుండా చూడాలి.

* ఆరోగ్య సేవలందించే సంస్థలు, విద్యాసంస్థలలో నిపుణులకు, తల్లిదండ్రులకేకాక పూర్తి సభ్య సమాజానికి, మధ్యలింగ వ్యక్తుల శ్రేయస్సుకు పాటుపడుతున్న ముఖ్య భాగస్వాములందరికి మధ్యలింగ వ్యక్తులకు సంబంధించిన విషయాలు /సమస్యలపై మానవ హక్కుల దృక్కోణంలో సరిఅయిన సూచనలను ఇవ్వాలి.

* మధ్యలింగ వ్యక్తుల ఆత్మగౌరవాన్ని, ప్రాధమిక గోప్యత హక్కును హరించే లింగ ధ్రువీకరణ తనిఖీలను నిలిపివేయాలి. మరియు వారు అన్ని స్థాయిలలోను వారి చట్టసమ్మతమైన లింగ గుర్తింపు పై ఆటల పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించాలి. వారి క్రీడా పతకాలను రద్దుచేయడం ద్వారా వ్యధకు గురైన మధ్యలింగ క్రీడాకారులకు పరిహారంతో సహా వాటిని తిరిగి అప్పగించాలి.

* మధ్యలింగ వ్యక్తుల మానవ హక్కుల మరియు వారికి సంబంధించిన ఇతర విషయాలపై సంఘాలలోను సమాజంలోనూ అవగాహనను పెంచాలి.

* మధ్యలింగ వ్యక్తులు వారి అనుభవాలు మరియు వారి మానవ హక్కుల ఆధారిత విజ్ఞానాన్ని తెలిపే సమగ్ర విద్య విధానాన్ని అన్ని స్థాయిలలోను ప్రవేశపెట్టాలి.

* గతంలో మధ్యలింగ వ్యక్తులపై జరిగిన అన్యాయాలను తద్వారా వారనుభవించిన వ్యధకు తగిన గుర్తింపునిస్తూ సమంజసమైన పరిహారం, నిజం తెలుసుకునే మరియు న్యాయం పొందే అవకాశం కల్పించాలి.

**పైన ఉదహరించిన విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆసియా ఇంటర్‌సెక్స్ ఉద్యమం ఈ క్రింది విషయాలను ప్రస్తావిస్తుంది:**

* ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు వారి కార్యక్రమాలలో మధ్యలింగ విషయాల్ని/ సమస్యల్ని ప్రస్తావించడం ద్వారా వాటికి ప్రత్యక్షత కల్పించాలి.

* వివిధ దేశాల ప్రభుత్వాలు Asian intersex move-ment ద్వారా లేవెనెత్తిన ఆందోళనలను ప్రస్తావిస్తూ, మధ్యలింగ ప్రతినిధులతోను సంఘలతోను ప్రత్యక్ష సహకార విధానంలో వాటికి సరిఅయిన పరిస్కారం సాధించే ప్రయత్నం చేయాలి.

* ఆయా దేశాల ప్రభుత్వాలు, భృణ హత్య, వంశ గౌరవం పేరిట జరిగే హత్యలు వంటి ప్రమాదకరమైన ఆచారాలను నిషేధించాలి.

* మీడియా సంస్థలు, వర్గాలు, మధ్యలింగ వ్యక్తుల హక్కులను, గోప్యతను, గౌరవాన్నిఖచ్చితమైన నైతికమైన విధంగా చూపే ప్రాతినిధ్యం వహించాలి.

* సంఘాల నాయకులు మధ్యలింగ పరిజ్ఞానం విద్య ద్వారా మధ్యలింగ వ్యక్తుల పట్లఉన్న కళంకాన్ని, దురభిప్రాయాలను తొలగించే ప్రయత్నం చేయాలి.

* దాతలు (Funders) మధ్యలింగ వ్యక్తుల సంస్థలతో కలసి వారు తమ ఉనికి ప్రత్యక్షత కొరకు చేస్తున్న పోరాటంలో సహకారమందిస్తూ వారి సామర్థ్యాలను పెంచడమే కాక జ్ఞాన సముపార్జన మరియు మానవ హక్కుల పునరుద్ఘాటనకు సహకరించాలి.

* మానవ హక్కుల సంస్థలు మధ్యలింగ సంస్థలతో వారధులు నిర్మించుకోడంలో దోహద పడుతూ పరస్పర మద్దతుకు, అర్థవంతమైన సత్సంబంధాలకు పునాది వేయడంలో సహకరించాలి. ఇది ఎవరూ వారి వారి స్వంత ప్రయోజనాలను ఆశించకుండా పరస్పర సహకార స్పూర్తితో జరిగేలా చూడాలి.

**మరిన్ని వివరాలకొరకు క్రింద ఉదహరించిన వారిని సంప్రదించ గలరు:** Hiker Chiu – Taiwan (Chinese, English): hiker@oii.tw; Gopi Shankar Madurai – India (English, Tamil, Malayalam dan Hindhi): br.gopishankar@gmail.com, +918610539702, +919092282369, @gopishankarmdu; Nada Chaiyajit – Thailand (Thai and English): nada.chaiyajit@gmail.com; Small Luk – Hong Kong, China (Chinese, Cantonese, and English): ivysmall@ymail.com, +85251996331; Esan Regmi – Nepal (Nepali and English): esanregmi@gmail.com, +977 9861336738

**తెలుగు భాషలో ఈ ప్రకటన అంగీకారము:** ఈ మొదటి ఆసియా మధ్యలింగ ప్రకటన యొక్క తర్జుమా ప్రాజెక్ట్ ఇంటర్ సెక్స్ ఆసియ (Intersex Asia) చే ప్రారంభించబడి RFSL చే స్పాన్సర్ చేయబడినది. దీని తర్జుమాలో హయాతి, మరియు శాంతి ప్రియల సహకారం కొరకు, శాస్త్రీయ పదజాల సమీక్ష కొరకు Intersex Asia ధన్యవాదములు తెలియచేస్తుంది.

Produced by: intersex Asia

Allies: OII-Chinese

Our Sponsors: RFSL, Astraea Lesbian Foundation for Justice, mama cash